"శ్రీ జ్ఞాన సరస్వతి"

(శ్రీ వాసర జ్ఞాన సరస్వతీ దేవి క్షేత్ర మహిమ)

హరికథా గానము.

రచన:-

శ్రీదాస, కీర్తనజ్ఞ, సాహిత్య విశారద,
ప్రవచన సుధాకర, కవిశేఖర,
బ్రహ్మశ్రీ॥ వే॥ మాధవపెద్ది చిన వేంకన్న శాస్త్రి M.A., B.O.L

రచన:- మాధవపెద్ది చిన వెంకన్న శాస్త్రిగారు:-

"శ్రీ బాసర జ్ఞాన సరస్వతీ దేవి క్షేత్ర మహిమ"

హరికథా గానము:-

శ్రీ లక్ష్మీ గణేశ స్తోత్రము:- కేదారగౌళ రాగం ఆదితాళం:-

శ్లోకం:-> శ్రీ విఘ్నేశ ముఖా భాస్కరం
సేవకా భీష్ట దాయకం
ఏకదంత ముమాపుత్రం
నమామి గణనాయకం ||నమామి||

పల్లవి:-> లలిత కళాధీశ లక్ష్మీ గణేశా
లలితా నందన పాలయ మాం శ్రీ లలితా ||

అనుపల్లవి:-> గజవదనా కళ్యాణ గుణాకర
అజరా సురూప అఖిలజగద్వేత
సామ వేద గానామృత సదనం
సామజ వదనం, జయ కేతనం
ఉమా సుతం శోకఘ్న వారణం
ఉదార హృదయం భక్త పాలనం ||లలిత||

(పద్యం భీంపలాస్ రాగంలో)

ఉ:- విద్దెల రాణి నేను వినువేడెద, నామది
నుండుమంచు, నా సుద్దులు - పాపాల్
జగతి శోభిల చేయుమంచు - ఓ ముద్దు
లు మూటలు గట్టి నటుల్ ముచ్చట గొల్పెడు
ముద్దరాల! నా యొద్దనే బాసరనే పదము
లొద్దిక గొలువగ నిమ్ము లెంచుమనే!

వచనం:- రసజ్ఞులైన భక్త మహాశయులందరికీ నా హృదయపూర్వక కళాభివందనములు తెలియజేస్తూ, పెద్దలారా ఈనాడు నేను చెప్పబోయే హరికథాగానము శ్రీ బాసరలో వెలసియున్న శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి యొక్క పవిత్రమైన క్షేత్ర మహిమ. సావధాన చిత్తులై ఈ కథా గానమును విని మీరు తరించి మమ్ము తరింపచేస్తారని ఆశిస్తూ కథాగానమును ప్రారంభిస్తున్నాను!

-: కీర్తన హిందోళ రాగం ఆదితాళం:-

పల్లవి:-> వినుడు వినుడు మహానుభావులారా!
బాసర క్షేత్ర మహిమను ||వినుడు||

1|| పల్లవి:-> జ్ఞాన ఇచ్ఛా క్రియల త్రిశక్తి రూపిణికి
సత్వ రజస్తమో గుణముల కధికారిణికి
జ్ఞాన సరస్వతి వెలసిన ||జ్ఞాన సరస్వతి||

బాసర క్షేత్ర మహిమను ॥వినుడు వినుడు॥

చరణం:→ శ్రీ శారదాంబా ఇల నవతరించి
వ్యాస ముని వేదన ఆలకించి 2 సార్లు
మనల నందరిని కనికరించి 2 సార్లు
కోరిన కోరికలు మెరిపించె/
జ్ఞాన సరస్వతి వెలసిన/
బాసర క్షేత్ర మహాత్మ్యమును/ ॥వినుడు వినుడు॥

వచనం:→ ఈ సృష్టిలో తీయనిది అమ్మ అను మాట, తీయటిది అమ్మ పాట, మధురాతి మధురమైనది భాష- ఆ భాషకు అధికారిణి చదువుల తల్లి ఆ జ్ఞాన సరస్వతీ దేవి- ఈ అమ్మ మనకు జ్ఞానాన్ని ప్రసాదించే వరప్రదాయిని- మహా శక్తి స్వరూపిణి త్రిపురసుందరీ దేవి- మన భారత దేశంలో ఈ సరస్వతీ దేవి ముఖ్య క్షేత్రములు మూడు చోట్ల వెలసినవి- (1) కాశ్మీరము నందు-(2) శృంగేరి నందు-(3) బాసరలో ఇది మన ఆంధ్రప్రదేశంలో ఆదిలాబాదు జిల్లాలో నిజామాబాదు పట్టణానికి 40 మైళ్ళ దూరంలో పవిత్రమైన ఆ గోదావరి నదీ తీరంలో ఈ ~~[illegible]~~ పుణ్య క్షేత్రం వెలసినది- ఈ శారదా పరమేశ్వరీ దేవిని ప్రతిష్ఠించిన వారు శ్రీ వ్యాస మునీంద్రుల వారు- అది ఎలా జరిగినదనిన- నేను చెప్పు భారతీయ సాంప్రదాయమైన- హరికథా గాన విధానంలో మేము క్లుప్తముగా తెలియును/

— పద్యం —

వచనం:→ ద్వాపర యుగం ~~[illegible]~~ చివరి భాగంలో మహా భారత యుద్ధం జరిగినది- పాండవులందరు స్వర్గమునకు వెళ్ళినారు- కౌరవులందరు సమూలంగా సర్వనాశనమైనారు- ఆ తరావత శ్రీ కృష్ణ పరమాత్ముడు తన యొక్క అవతారమును చాలించినాడు, శ్రీ వ్యాస మహర్షి సాక్షాత్తు విష్ణు మూర్తి యొక్క అవతార మూర్తి! రాబోవు కలియుగమునకు సంబంధించిన కొన్ని కార్యక్రమములను నెరవేర్చుటకై తాను పుణ్యభూమి యైన భారత భూభాగమునందు ఇంకా నిలచి యున్నాడు!

శ్రీ మహాభారత యుద్ధమున జరిగిన 18 అక్షౌహిణీల సైనికుల ప్రాణ నష్టమును <u>తిలకించిన</u> (సర్వనాశనము చూచిన) శ్రీ వ్యాసమునీంద్రుల వారు- ఏమనిరి, ఎంత మరచి పోవుద మన్నను- మరచి పోజాలక ఆ మారణ హోమ దృశ్యములను మరువలేక మరువలేక
మరచిపోలేక, [illegible]

28/07/2006

కీర్తన :- బృందావన సారంగ — ఆది

పల్లవి :- శాంతి లేదు (ఉత్తమున)
విశ్రాంతి లేదు జీవితాన — ॥శాంతి॥

అనుప నిరంతరము వ్యాధి చింతనలతో
తీరని - ఆవేదన - విలాప... ॥శాంతి॥

చరణం :- శారీరకముల పోరాటంలో
కోట్లాదిగ ప్రాణనష్టం -
ధన నష్టం ధర్మ నష్టం -
సంస్కృతి నష్టం సభ్యత నష్టం -
పొందిందేమిటి? ఎవరికి
సాధించిందేమిటి? — ॥శాంతి॥

ఏకాకారముగ యున్న ఆ మహా~~~~వేదమును
నాలుగు భాగములుగా విభజించి - ఋగ్వేదము - యజుర్వేదము
సామవేదము - అథర్వ(ణ)వేదము అని ఆ నాలుగు భాగ
ములకు పేరిడినారు / వాని విభిన్న భాగములను వేదాంతములను 18 ఉపనిషత్తు
లుగా విభజించినారు.

ఆ వేద సారమునంతయును జనసామాన్య
మునకు అం~~~~~~~~ బాటులోకి తెచ్చుటకు 18
మహాపురాణములను - 100 వంద ఉపపురాణములను
భారత - భాగవతాది యితిహాసములను రచించినను
ఎందుకో ఆ మహానుభావుని ఆవేదన తీరలేదు - అశాంతి
తీరదు - ఆ ఆవేదనకు అంతములేదు!

కీర్తన -

వచనం:→ బ్రహ్మ సూత్రములను రచించి, యోగాను
సంధానము చేసి ఆ బ్రహ్మానుభూతిని పొందుదమన్నను -
ఏకాగ్రత కుదురుటలేదు - అందుకని ఒకనాడు ఆ దివ్యాత్మ
ప్రబోధించిన ఉపదేశామృతసారము వ్యాసమునీంద్రుల
వారు - తమయొక్క బృందమును వెంటబెట్టుకొని
తీర్థయాత్రలకై బయలుదేరినాడు! ఆ దివ్యవాణి
పలుకుతున్న అనునయవాక్యములను శ్రద్ధగా ఆలకిస్తున్నాడు
-: కీర్తన హిందుస్థానీ తోడిరాగంలోనిది :-

పల్లవి:→ వినుమా వ్యాస మునీంద్రా
కనుమా సుజ్ఞాన సాంద్రా ॥వినుమా॥
అనుపల్లవి:→ వేదన మాని ఆవేదన మాని - నీ ఆవేదన॥
శాంతిని గనుమా పరమ శాంతిని గనుమా॥వినుమా॥

చరణం:→ వేదములను విభజించినా
పురాణములను రచియించినా
యితిహాస యోగముల మోక్షినా
పొందలేని శాంతిని పొందుమా
గౌతమీ నదీ తేట నందుమా ॥వినుమా॥

వచనం:→ ఈ విధముగా తీర్థయాత్రలకై బయలుదేరిన ఆ
వ్యాసభగవానుడు అచ్చటి ప్రకృతి అందాలను తిలకిస్తూ
(పద్యం:- హిం॥ తోడిరాగంలో)

ఉ:→ అచ్చట [illegible] అద్భుతమైన
మనోహరంబునౌ పచ్చని పంటలనే గనుచు
పారెడు గౌతమి సోయగంబులనే మెచ్చుచు
[illegible] పరిణయించిన నూరటు హాయి
బొందుచునే - అచ్చట కొండలలో ఒక
[illegible] వాసము చేసె ముచ్చటన్!

వచనం:→ ఈ విధముగా వ్యాస మునీంద్రుల వారు
క్రమ క్రమంగా ఉత్తర భారత దేశ యాత్రలు చేసి
దండకారణ్యం ప్రవేశించి కలిమలాపహారిణియగు
గౌతమీ నదిని సందర్శించాడు- ఆ పరిసర ప్రాంత రమ
ణీయమైన ప్రకృతి సంపదను గాంచినాడు, పచ్చపచ్చ
ని పూపొదలతో అలరారుచున్న ఆ ప్రాంతము ఎంతో
శోభాయమాన ~~[illegible]~~ మై అలరారుచున్నదే, కొమ్మ
లన్నీ కోకిలమ్మలు కుహూ కుహూ అని కమ్మని రాగాలను
ఆలపిస్తుంటే ఆ రాగమాధుర్యమును వింటూ ఆనందడోలి
కల్లో ఓలలాడుతూ తన శిష్యులతో కలిసి ఆ పవిత్ర
గోదావరి తీరాన్ని అనుసరిస్తూ సాగిపోతున్నాడు/

(మంజరి:- సారంగ రాగంలో)

సురుచిర పరిసరములను గాంచుచు
పరమ ఋషి మనము పులకించెన్
స్వరయుత సరస రసాల పూరిత
పరభృత గానము వినిపించెన్ సస్య
శ్యామల కేదారపు టౌదార్యము తిలకించె
హాస్య రసభరిత ప్రకృతి కన్యా
హేలాసనము సంవీక్షించెన్/

వచనం:→ ఇలా ఆ ప్రశాంతమైన వాతావరణమునందు
ప్రయాణం చేయుచు పరమానంద భరితుడైనాడు
చిన్నగా ఆ వ్యాసభగవానుడు వాసర క్షేత్రమును
చేరుకున్నాడు. ప్రస్తుతము (ఇప్పుడు) ఆ సరస్వతి
దేవి ఎక్కడైతే ప్రతిష్ఠింపబడియున్నదో సరస్వతి
ఆ వ్యాసుల వారు ఆ ప్రాంతములో పాదము మోపాడు
వెంటనే అచ్చట అద్భుతమైన దృశ్యం అతని కంట
పడింది- పిల్లగాలులు చల్లగా వీస్తుంటే ఆ పవిత్రమైన
స్థలమునందు తేనెలు జాలువారు మృదు మధురమైన
సంగీత ధ్వనులు, వేణునాదములో ~~[illegible]~~
సప్త స్వరములు ప్రతిధ్వనిస్తున్నాయి. ఆశ్చర్య
చకితుడైన ~~ఆ~~ శ్రీ వ్యాసులవారు ఏడడుగులు
ముందుకు- ఏడడుగులు వెనక్కి వేస్తూ అటుఇటు
నడుస్తున్నాడు/

స, రి, గ, మ, ప, ద, ని, స,
స, ని, ద, ప, మ, గ, రి, స,

1 ప్రాతఃకాలము
2 ద్వితీయ కాలము
3 తృతీయ స్థాయిలలో

వచనం:→ ఈ విధముగా శ్రీ వీణాపాణి యైన శ్రీ శారదాంబ (వాణి)
తన యొక్క వీణానాదంలో సప్తస్వరములను తిరోహి
తం, అవరోహణా క్రమంలో (మూడు కాలములలో) వాయిస్తుండగా శ్రీవ్యాసులు
వారు మహాద్భుత మైన శ్రీ సంగీతమును విని పరవశించి
పోయెను, ఈ ప్రాంతమునందు శరణాగత దీనార్తి జన
భవ భయ హారిణి [illegible] యగు శ్రీ శారదా పరమేశ్వ
రీ దేవి అవ్యక్త రూపమున = ఎవరికి కనబడకుండ
(ఇచ్చటనే) అవతరించి యున్నదను పరమ రహస్యము
ను గుర్తించి అత్యంత ఆనంద యుక్తుడై అచ్చట
యున్న సరస్వతీ సరోవరమున స్నానము చేసి
అనన్య భావము చే శ్రీ జ్ఞాన సరస్వతీ మాతను
ఈ విధముగా ప్రార్థించినాడు శ్రీ వ్యాస భగవానుడు
(శ్యామరాగంలో అమ్మవారి దండకం)

హే పరమ దయామయే సచ్చిన్మయే
హే త్రిగుణాత్మ గుణ రూపిణి స్వప్రకాశ రూపిణి
శ్రీ బిందు సింహాసన వాసిని!
హే పరమ దయామయే జగజ్జనని, శారదాంబా
బ్రహ్మేంద్ర రుద్రాది దేవర్షులునే, ఆదిత్య చంద్రాది
జ్యోతిర్గణంబులే - అష్ట దిక్పాలకులే, నీ మాహా
త్మ్యమే నెన్నంగ లేరన్న నే నెంత వాడను తల్లీ -
నీ దివ్య రూపంబు గానంగ నిచ్చోట కేతెంచినాడ
న్ గదే - నీ దివ్య రూపంబు గానిపింపవే సర్వ
జీవాది హృద్గామినీ వాగ్దేవి తల్లీ -
పరయూ పశ్యంతి మధ్యమా - వైఖరీ రూపంబు
లనే - వర్ణంబులనే (వాక్కుల) సృష్టించి విశాల వాఙ్మయం
బులే జ్ఞానంబు నందింతువే -
జ్యోతి స్వరూపాన చీకట్లు పోగొట్టి - దీపింతు
వే తల్లీ - నమస్తే - నమస్తే - పునస్తే - నమః!

వచనం:→ అని ఈ విధంగా శ్రీ అమ్మవారిని గూర్చి స్తోత్రము
చేయగా పరమానంద భరితురాలైన శ్రీ సరస్వతీ అవ్యక్త రూపము
న ఆవిర్భవించి యున్నదనని వ్యాసుడు గమనించినా
డై, ఇకనుంచి తాను కూడా ఈ ప్రాంతమునందే
చిరస్థాయిగా యుగయుగాంతముల వరకు నిలచి
యుండుటకు నిశ్చయించుకొని శ్రీ వ్యాసునకు
ఇలా తెలియ జేస్తున్నది!

: శ్లోకం :-
కౌమార, శైల శిఖరే - సుఖ - వాస యోగిని
సూర్యేంద్ర విష్ణు - శివ - పుత్ర గణేశ ముఖ్యైః
వాశిష్ట వారుణ - వ్యైక్ష్య సుపూత లోకే -

వ్యా:→ అవి ఇంద్ర లోకము - సూర్య లోకము - వ్యాస లోకము
వాల్మీకి లోకము - విష్ణు లోకము - గణేశ లోకము - పుత్ర
లోకము - దానికే కుమార లోకమని పేర్లు గలవు!
ఈ మూడు మూర్తులను ఒక చోటున
చేర్చి సరస్వతీ మూర్తిని ప్రధాన మూర్తిగా - లక్ష్మి
కాళికా దేవతలను అధి దేవతా ప్రత్యధి దేవతలు
గా చేసి విధి విధాన పూర్వకముగా ప్రతిష్ఠించెను
తదుపరి ఆ ఆలయ నిర్మాణము జరిగినది/
ఇచ్చట మున్న పర్వతము నందలి ఒక
గుహాలో, ఒకప్పుడు కుమార స్వామి తపసును చేసి
నందున ఈ పర్వతమునకు, కుమారాచలమని
పేరు వచ్చినది - శ్రీ సరస్వతీ మాత ఈ శిఖరముపై
కౌమారాచలవాసిని అని ఖ్యా
తి వహించుటచే - అమ్మవారు ప్రసిద్ధి నొందినది/
అందుచే ఆ జగన్మాతయైన వాణీదేవిని గూర్చి
వర్ణిస్తు శ్రీ వ్యాసభగవానుడు ఇలా గానము చేయుచున్నాడు
(పద్యం హిం|| తోడి రాగంలో)

సీ:→ వాణివై - విధురాణివై - నీలవేణివై
కచ్ఛపి పాణివై - కాంతు లెసగ
ఛాయవై - సురలేమవై - సుమమాలవై
సుకుమారి రామవై - సొగసు లెసగ
భాషవై - మణిభూషవై - శృతి ఘోషవై
సురుచిర వేషవై - సుషమ లెసగ
కాంతివై - సాహిత్య కాంతివై - క్రాంతివై
శాంతివై - దాంతివై - వింత లెసగ

తే||గీ:→ కలిమి యెడద దమ్మి తేయండ
కొలతి వగుచు - అరుణరేఖ వోలె
వెలుగు అమర వాణీ, శారదా
దేవి సరస శృంగార లహరి
బుధుల గంభీర పదరాశి
ముకిమ జేయు - శ్రీ శారదాంబ!

వచనం:→ ఈ విధముగా అనేక శతాబ్దముల నుండి-
పూజలందుకుంటున్న శ్రీ జ్ఞాన సరస్వతీ మాత
ఈ ప్రాంతమునకే కాక - ఈ రాష్ట్రమునకు - మన
మొత్తం భారత దేశమునకు కీర్తి ప్రతిష్ఠలను
పెంపొందింపజేసినది - ఆ చల్లని చూపుల తల్లి శ్రీ
శారదా పరమేశ్వరీదేవి-

కానీ కలి ప్రభావమున కొంత మంది దుండగులు
ఈ సరస్వతీ దేవాలయమును విధ్వంసం గావించి
~~[illegible]~~ - లక్ష్మీ దేవి విగ్రహమును భగ్నము చేసినారు
ఆ చుట్టు ప్రక్కల నున్న యెన్నో దేవాలయములను
నష్ట పరచినారు - అట్టి సమయములో మన అదృష్టము
కొలది వీరశైవ కులమునందు మకోటి జి పటేల్
అను భక్తాగ్రేసరుడు ఉద్భవించినాడు - అమ్మవారి
యొక్క అనుగ్రహపాత్రుడైన ఆ మహావీరుడగు ~~[illegible]~~
మకోటి జి పటేల్ గారు ~~[illegible]~~
బయలు దేరి రవీంద్ర పురము - శేకుతా పురము -
మహాత్ పురము - రత్న పురము - వానిస పురము
నందుగల కొంత మంది యువభక్తులను వెంటబెట్టు
కొని బయలుదేరి ఆ దుండగులను పారద్రోలిరి/
అనంతరము మకోటి జి పటేల్ గారు
మరల శ్రీ సరస్వతీ దేవి మందిర నిర్మాణమును గావించి
జగద్గురువు శృంగేరి మఠాధిపతి యైన శ్రీమత్పరమ
హంస పరివ్రాజకాచార్య శ్రీ విద్యారణ్య భారతీ
స్వామి యొక్క - పర్యవేక్షణలో పునః ప్రతిష్ఠను
గావించినారు/

ప్రాకారము వెలుపల వేరే చిన్న ఆలయ
మున మహాకాళీ యంత్రము మీద - శ్రీ మహాకాళీ
దేవి విగ్రహమును ప్రతిష్ఠించినారు/

శృంగేరి స్వాములవారు వెళ్ళిపోయిన
తరువాత - షైపూరు నుండి తీసుకు రాబడిన శ్రీ
మహాలక్ష్మీ దేవి విగ్రహము ~~[illegible]~~ శ్రీ సరస్వతీ దేవి
మూర్తికి ఎడమ ప్రక్కన ప్రతిష్ఠింపబడినది/
అటులనే శ్రీ మకోటి జి పటేల్ గారి విగ్రహము
~~[illegible]~~ చేతులు జోడించుకొని నిలబడిన రూపంలో మందిర
ద్వారము యొద్ద ఆయన విగ్రహము నెలకొల్పబడినది!

దేదీప్యమానముగ వెలిగిపోవుచున్న శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి యొక్క దివ్య మంగళ స్వరూపాన్ని చూసి ఓర్వలేని కొందరు దుండగులు దుర్నిగ్రహబుద్ధితో ఆ అమ్మవారి విగ్రహమును కొల్లగొట్టాలని కదిలినారట్లైతే అమ్మవారి పైకి ఒక వాడియైన పెద్ద ఖడ్గమును విసిరినారు — ఆ ఖడ్గము తాకిడికి — ఆ సరస్వతీమూర్తి యొక్క కుడివైపు చెక్కిలికి ఒక గాయము పడినట్లు ఒక కథ యున్నది!

(మంజరి సారంగరాగం) ఆదితాళం:-

వ్యాసుని తపమున — మంత్రము జపమున
విగ్రహమింతయు భగ్నము కాలేదెచటన్
సైకతమైనను ఖడ్గము తాకిడికి దృఢముగ
నిలబడె వాణి ప్రతిభన్
భక్తుల బ్రోచెడు — త్రిగుణాత్మిక శ్రీ —
వాణీ — కాళిక — నెలకొని విలసిల్లెన్
భూలోక స్వర్గముగా బాసర — విలసిల్లెన్
(వి) ముకోలములందునే ॥విలసిల్లెన్॥

→ ఆ కత్తివాటు కనపడుచుండునట్లు ఆనాటి నుండి ఈనాటి వరకు గంధము — పసుపు — పన్నీరు ఈ మూడింటిని మిశ్రమము చేసి, ఆ అమ్మవారి యొక్క మోమున అలది కను, ముక్కు, నోరును చక్కగా అలంకారము చేయుట ఆనాటి నుండి ఈనాటి వరకు ఆనవాయితీగా వచ్చుచున్నది —

ఇట్టి మాతను సందర్శించుటకు అనేక మంది భక్తులు తమ తమ కోరికలను తీర్చుకొనుటకు అర్చించి అమ్మవారిని అనేక విధములుగా / ఆరాధిస్తూ పూజిస్తారు

శ్రీ మహాకాళి — మహా సరస్వతీ — మహాలక్ష్మి స్వరూపిణి అయిన ఆ జగదేక మాతను ... తీరుతో ముగ్గురమ్మల రూపంలో సాక్షాత్కరిస్తుంది — పిలిచిన పలుకుతుంది ఆ రూపంలో అమ్మవారిని నమ్మినటువంటి భక్తుల తరగని నమ్మి వమ్ము చేయక కంటికి రెప్పలా కాపాడుతుంది — ఆ లోకమాత / దీనుల పాలిటి కల్పవల్లియైన ఆ మణిద్వీప పురవాసిని దేదీప్యమానముగ వె... లు కోటి కాంతులతో విరాజిల్లుచున్న ఆ శ్రీ చక్రపురదేవిని, ఆ సకల ... శక్తిని (శ్రీ) మాధవపెద్ది వెంకన్నగారు ఇలా వర్ణిస్తున్నారు

(భాగేశ్వరి రాగంలో సీసపద్యం)

సీ:→ అమృతంపు సంద్రాన అమరవృక్షవనాన
చల్లని నీడలో వెల్లివిరిసి
నీలాల దీవిలో - నీపాపవనిలోన
చింతామణీ గృహాన చెన్నుమీఱి
ఓంకార మంచపై హ్రీంకార పల్లకిన్
ఉయ్యాల జంపాల లూగి తూగి
వశినులు నినుగొల్వ పాదపూజలు సల్ప
వేయి రేకుల తమ్మి హాయి జేరు

తే॥గీ:→ నిన్ను, సేవింత్రు ధన్యులు నియమ
నిష్ఠ, ధ్యాన వహ్నిలో దహియించి, కామ
సమును, సత్త్వ, మతారకమై వెల్గ - సంత
సమునిడు చిదానంద లహరి, నమో నమోస్తుతే!

-: హిందోళ రాగంలో త్రిపుట తాళం:-

పల్లవి:→ బాలా త్రిపుర సుందరి! - అమ్మా! ॥బాలా॥
శ్రీ చక్ర పురదేవి! - సింహాసనేశ్వరి!
శ్రీ రాజ రాజేశ్వరి మహేశ్వరి ॥బాలా॥

అనుపల్లవి:→ ఓంకారేశ్వరి! హే పరమేశ్వరి!
హ్రీంకారి! నిగమాంత గోచరి!
హే పరమేశ్వరి! మంగళ గౌరి!
త్రిభువన పాలిని శ్రీ జగదీశ్వరి ॥బాలా॥

చరణం:→ శంకరి సదానంద లహరి సంకట
ములు పోకార్చు మహేశ్వరి
సామ వేద గానామృత మోదిని
సర్గ రక్షాంత కారిణీ సౌమ్యదాని ॥బాలా॥

మిశ్రం:→ జగదూపజితా వేదనుతా
జగదేక మాత లలితా
త్రిగుణాతీత సుచరితా
త్రిగుణాత్మిక దేవీ అపరాజిత ॥బాలా॥

వచనం:→ అమృత సాగరములోన ఉండు ఒక అద్భుత
ద్వీపము - ఆ ద్వీపమున మనోహరముగా నున్న
దేవ వృక్ష వనము - ఆ అందాల వనము చుట్టు
నవరత్నములతో నిర్మించిన, దివ్య మందిరమ్ము
దేదీప్యమానమైన కాంతులతో విరాజిల్లుచున్నది

ఆ మందిరమున బంగారమయమైన (నిర్మితమైన) ఒక వేదిక
కలదు. ఆ వేదికపై ఓంకార రూపమున పల్లకి
యందు సుఖాసీనమైన వశినీ దేవతలు - వీరు
32 వేల మంది, ఈ 32 వేలమంది, అమ్మవారి
ముఖ్య మంటపానికి ఉపదేవతలు - వీరందరు
ఆ జగన్మాతకు సేవలు చేయగా -
పరమానంద భరితురాలైన ఆ శ్రీదే
వి పల్లకియందు ఉయ్యాలల జంపాల లూగుచున్న
ది - ఇతర లోకముల లోని భక్తులందరు, ఏ కొద్ది
మంది మాత్రమో ఆమెను కొలిచి ధన్యులగుచున్నారు
అట్టి ఆ దేవి వాసర యందు వెలసి
కోరిన వారి కోర్కెలను వారి వారి అదృష్టమును సార
ముగా తీర్చుచున్నది/

అదిగో భక్త జనులు అమ్మవారి దర్శన
మునకై వేచి చూచుచున్నారు - తూరుపు దిక్కు
న తెల తెల వారుచున్నది - లేత (వెలుగు) వెన్నెల సూర్యుని
కిరణాలు గోదావరి నది అలలపై సోకి తళ తళ
మెరుస్తుండగా, రంగు రంగుల రెక్కలు కలిగిన
వింత వింత శబ్దములు చేయుచు ఆకాశంలో
గుంపులు గుంపులుగా తిరువు తిరువున సాగిపోయే
నని - ప్రశాంతమైన ఆ వాతావరణంలో - చల్ల
గా వీచే పిల్లగాలులలో ఆ ప్రాంతమంతా ఎంతో
శోభాయమానముగ యున్నది - అర్చకస్వాము
లు కడవలతో గోదావరి జలమును తెచ్చి పవిత్ర
ధరించి, అమ్మవారిని మేలుకొలిపి
మన గోదావరి జలముతో అభిషేకము చేస్తున్నారు/

—: పదము - భూపాల రాగం :—

పే:→ బ్రాహ్మీ ముహూర్తాన బ్రహ్మాభిషేకాన్ని
అలరించిన బండారు వలచి
పుష్టిణికో శ్రీ పుణ్యాహ వచనాన
చందన హారతుల చర్చ చేసి
పట్టు పీతాంబర వస్త్ర యుగ్మము గట్టి
యజ్ఞోపవీతంబు నమరజేసి
వైదికాగమ శాస్త్ర బ్రాహ్మణోత్తము లెల్ల
అర్చనారాధన లాచరించి -

తే॥గీ:→ సర్వ భూషణాలంకృతులన్ సంతరించి
కుసుమ హారాలు నిలువునా మోపి వేసి
ముగ్ధ మోహన సుందర మూర్తి నింప
దివ్య మంగళ వాగ్దేవి తేజరిల్లె!

వచనం:→ ఇలా అమ్మవారిని అభిషేకించి అత్యంత సుందరంగా అలంకరించినారు (అర్చకస్వాములు) సర్వాభరణా ములను ధరింపజేసి, పట్టు చీరను గట్టి మెడలో పూలమాలలు వేసినారు సర్వాలంకారభూషితురాలైన శ్రీ సరస్వతీదేవి ఒడిలో వీణ ను నుంచారు శ్రీ వీణాపాణిని చూచుటకు వేయి కళ్ళు చాలవు, అదిగో భక్తజనులందరు ఒళ్ళంతా కళ్ళు చేసుకొని చూస్తున్నారు/ శ్రీ అమ్మవారు భక్తులకు వరము లిచ్చి కాపాడుటకు దర్శన మిస్తుంది!
ఈ విధముగా దర్శన మిస్తుంది!

∴ పద్యం భీంపలాస్ రాగంలో:-

సీ:→ వర ముద్ర నొక చేత భద్రంబుగా బట్టి
వరదాన మొసగుచు భక్త తతికి
జ్ఞాన ముద్ర నొక్క కరంబులో హవణించి
అభయంబు వాగ్దేవి ఆర్తుల కిడు
జపమాల నొక కేల చక్కగా గీలించి
విస్తరించును మంత్ర బీజరాజి
పుస్తకంబొక హస్త పుటములో హత్తించి
వల్లె వేయును వేద పన్నములను

తే॥గీ:→ చంద్ర రేఖను సిగలోన చక్కనొత్తి
వెన్నెలను చిమ్మ గొలువని విజ్ఞులైన
తేనె-పాలును-ద్రాక్షలు సోనలూరు
మధుర కవితలు వ్రాయరే మహానిచెలమి

వచనం:→ బ్రహ్మానందమును రాశి పోసిన చోటది- మనసు విరబూసిన మల్లెపూవుగా భాసించునది- ఈ ప్రపంచమ్మలో ఎక్కడా లేని సౌందర్యమంతా శ్రీ బాసర పుణ్య క్షేత్రము నందు వెలసి యున్న శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి యొక్క దివ్య మంగళ స్వరూపంలో నిండి నిబిడీకృతమై యున్నది- ఈ మంగళప్రదమైన దృశ్యమును కనులగాంచి తరించిన భక్తుల యొక్క జన్మ ఎంతో ధన్యమైనది-

కోటి సూర్యుల తేజస్సుతో శ్రీ తల్లి శారదా పర
మేశ్వరీ దేవి విరాజిల్లుచున్నది।
మహా శక్తి స్వరూపిణి అయిన శ్రీ లోకమా
తను చూచే వారికి కల్ప వృక్షము వలె - చింతా
మణి వలె - బాలా త్రిపుర సుందరీ దేవి వలె, కంచి
కామాక్షి వలె - మధుర మీనాక్షి లా సాక్షాత్కరించి
భక్తుల అభీష్టము సారముగా వారిని కాపాడే
అనుగ్రహి శ్రీ చల్లని చూపుల తల్లి ఈ బాసర పుణ్యక్షేత్ర
మునందు మూడు రూపములతో ఆవిర్భవించి
ప్రధాన దేవతా మూర్తియైన శ్రీ అమ్మవారు శ్రీ
జ్ఞాన సరస్వతిగా విలసిల్లి, అధి దేవత (ప్రక్కనే) ~~...~~ కాళి
ధి దేవతలైన శ్రీ మహాలక్ష్మి - మహా
రూపములలోను అశేష భక్తుల పూజలందుచు
న శ్రీ లోకమాత. ఆది పరాశక్తి స్వరూపిణి
యొక్క పుణ్యక్షేత్రము బాసరలో దసరా
ల్లో శ్రీ దేవీ నవరాత్రోత్సవాలను అత్యంత
వైభవోపేతంగా నిర్వహిస్తారు, ఈ దేవీ నవ
రాత్రోత్సవాలలో అనంత శక్తి స్వరూపిణి
శ్రీ మదీ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి
అయిన శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని సంగీత విద్వాం
సులు - పండితోత్తములు ఇలా కీర్తిస్తున్నారు

:- కీర్తన కళావతి రాగం ఆదితాళం :-

పల్లవి:→ శ్రీ వాణీ పూబోణీ అలివేల వేణి
నా వాణి నువు విని - నను కనుగొనుమని
నిను చేరుకున్నా అమ్మా శ్రీ ఆ - ఆ - ఆఆ ॥శ్రీ వాణి॥

అ॥ప:→ శశి మండల వదన సరసిజ దళ నయన
సిరి వెన్నెల కురియుమా నీ
చల్లని చూపుల నను దయ గనుమా ॥శ్రీ వాణి॥

చరణం:→ వాగ్భవ కూటా ధీశక్తి
ప్రణవాంతర్గత ధీమయి
ప్రావీణ్యములను మాకొసగి
పలుకుల తేనెలు కురియుమా ॥శ్రీ వాణి॥

వచనం:→ ఈ విధముగా ఆరాధించిన వారికి శ్రీ అమ్మవారు
ఏ రూపంలో చూడాలని అనుకుంటే ఆయా రూపాలలో
సాక్షాత్కరించి దర్శనమిస్తుంది శ్రీ అమ్మవారు

ఈ పవిత్రమైన బాసర పుణ్యక్షేత్రమున
కు అనేక మంది భక్తులు విచ్చేసి తమ తమ యొక్క
కోరికలను తీర్చుకొనుచున్నారు!
విద్యార్థులకు బాలన దశలో ప్రప్రథ
మంగా శ్రీ అమ్మవారి యొక్క దివ్యమైన పాదాల
చెంత అక్షరాభ్యాసమును చేయించుతారు-
అలాగే ఈ క్షేత్రమును సందర్శించి
ఎందరెందరో కవులు - గాయకులు - పండితోత్త
ములు - జ్యోతిష్య పండితులు - అవధానులు -
సిద్ధాంత పండితులు - నర్తకీమణులు - సంగీ
త విద్వాంసులు - రకరకాల వాయిద్యములను
వాయించే వాద్య సంగీత విద్వాంసులు, ఎంద
రెందరో చిత్రకారులు, శిల్పకళాకారులు -
వివిధ రకాల కళాకారులందరు శ్రీ శారదాదేవి
ని ఉపాసించి శ్రీ అమ్మవారి యొక్క కృపనుపొంది
విజయమును సాధించి వారి వారి కళలను, కళా
ప్రక్రియలను అభివృద్ధి చేసుకొని బ్రతుకుతు
న్నారు!! వీరే కాక ఎందరెందరో అనాథలు -
మూగవారు - కాళ్ళు లేని వారు - అంగవికలాంగు
లు ఈ లోకమును చూడలేని గ్రుడ్డివారుసైతం
ఈ బాసర పుణ్యక్షేత్రమును సందర్శించి తల్లి
కృపకు పాత్రులై తరించిపోయున్నారు!
"అమ్మదయ వుంటే అన్నీ వున్నట్లే"
అన్నమాట అక్షర సత్యం - అది తప్పకుండా జరిగె
తీరుతుంది - సకల కళామయి, శక్తి స్వరూ
పిణి - ఆది పరాశక్తి స్వరూపిణి కరుణామ
యి శ్రీ శారదాంబ!! - అందుకే శ్రీ అమ్మదయ
కావాలి - ఆమె దయ యుంటె మనకు తిరుగు
లేదు - అమ్మ యొక్క శక్తి చాలా గొప్పది!
దయగల తల్లి ఆ జగన్మాత - అంతా అమ్మ
మయము, అందుకే వేదమునందు కూడా

అమ్మకే ప్రథమ స్థానమును కల్పించినారు-
నోరార అమ్మా అని పిలిచి - మనసార ఆమెను ధ్యా
నించినంతనే మన సమస్యలన్నీ తీరిపోతాయి
మన మొరల - బాధలన్నీ తొలగిపోతాయి అందు
కే ఆమెను అమ్మా అని పిలిచాము - అమ్మ
అంటే - అనురాగ మమకారాలతో కలబోసుకు
న్న అమృత తుల్యమైన పదమే - "అమ్మ"

అట్టి అమ్మవారైన శ్రీ త్రిపుర సుందరీదేవిని
గూర్చి సౌందర్య లహరిలో శ్రీమద్-శంకరాచార్యు
లవారు ఇలా వర్ణించి లోకాలను తరింపచేసినా
రు - :: సౌందర్యలహరి శ్లో॥ కం:-

దృశా ద్రాఘీయస్యా దరదళిత నీలోత్పలరుచా
ద్రవీయాంసం దీనం - స్నపయ కృపయా మా
మపి శివే - అనేనాయం ధన్యో - భవతి న చతే
హానిరియతా - వనే వా హర్మ్యే వా - సమ
కరనిపాతో హిమకరః /

వచనం:- అమ్మా జగదేకమాతా శ్రీచక్రపురదేవి ఓ అధికా
భువనసుందరీదేవీ - సమస్త కళలకు అధి
శక్తే ఓ ఆదిపరాశక్తీ - అఖిలాండకోటి కోటి
బ్రహ్మాండనాయకి శ్రీ రాజరాజేశ్వరీదేవి
అమ్మా నీ చల్లని క్రీగంటి చూపు రవం
త మాపై సోకితే చాలు ఆ కరుణా కిరణ ప్రసా
రం మాపై ప్రసరింప చేసిన మా జన్మ ధన్యమౌ
తుంది - నీవు మమ్ము చూసినంత మాత్రాన
నీకు జరిగే నష్టమేమి లేదు కాని నీవు
చూసిన ఆ చల్లని చూపుతో మేము బాగుపడ
తాము - మా కష్టాలన్నీ అవలీలగా తీరిపోతాయి
ఆనందమైన జీవితమును అనుభవిస్తాము
మా దరిద్రమంతా తొలగిపోతుంది - ఇక
మా జన్మ ధన్యమౌతుంది జగజ్జననీ!
జ్ఞాన సరస్వతీమాతా! నిన్ను గూర్చి పొగడు

నా భర్త మాటా నా - మేము ఏమీ తెలియని
(అజ్ఞాన సుడులను)
అనామకులము తల్లీ! నీదయ లేకుండా మేమేమి
చేయగల వారము అమ్మా అని అనుకున్న వారి
జన్మే జన్మ —

కీర్తన కానడరాగం:- ఆదితాళం

సాకి:-> శ్రీ చక్రపుర దేవి సింహాసనేశ్వరి
శ్రీ రాజ రాజేశ్వరీ - బాలా - రి - రి - రి - రి
బాలా త్రిపుర సుందరీ - సర్వమంగళ
గౌరీ - దేవీ లలితా - పరమేశ్వరీ....

పల్లవి:-> భువనేశ్వరీ శ్రీ జగదీశ్వరీ - అమ్మా
భువనేశ్వరీ శ్రీ జగదీశ్వరీ
శ్రీ రాజ రాజేశ్వరీ మహేశ్వరీ ॥భువ॥

అనుపల్లవి:-> ఓంకారేశ్వరీ హే పరమేశ్వరీ
హ్రీంకారీ నిగమాంత గోచరీ
హే పరమేశ్వరి మంగళ గౌరీ ॥భువ

చరణం:-> జగమేలు మాతల్లి జయమీయవే
ఇలలోన మముబ్రోచు పరమేశ్వరీ
నిను నమ్మియున్నాము మముబ్రోవవే
నీ చల్లని చూపు ప్రసరింప జేయవే
॥భువ॥

శ్లోకం:-> మాతా మహేశ్వరి మంత్ర నిలయేశ్వరి
మంత్ర నిలయేశ్వరి త్రిపురసుందరీదేవి
శృంభారయా వృంబ శృంభారయా
సర్వార్ఘ్నాప వర్ఘ్నాప వర్ఘ్నాప హారి
లలితాదేవి మమ శరణం అంబా
కలిత శివాంకా మమ శరణం దేవి
॥భువ॥

వచనం:-> ఈ విధముగా అమ్మవారిని సేవించి, ధ్యానించి
(ఆమె) జీవన మైన శుభప్రదమైన - మంగళప్రదమైన
అనంతమైన ఆదేవి అనుగ్రహమును పొందిన వారి
జన్మను ధన్యము చేసుకొనుటకు ~~ఈ~~ ఈ బాసర
పుణ్యక్షేత్రమునకు వచ్చిన భక్తులు కొంతకాలము
ఇచ్చటనే (యుంటూ) నివసించెదరు. నియమనిష్ఠలతో ఏకాగ్రతతో
(3 లక్ష) పొంది దేవీ మంత్రమును జపిస్తూ, మాధుకర వృత్తిని
స్వీకరించి - రేయింబవళ్ళు ఆతల్లిని ధ్యానిస్తూ

ఎందరెందరో శ్రీ జ్ఞాన సరస్వతీ మాత యొక్క దివ్యానుగ్రహమును పొంది ధన్యులైనారు — ఈ విధముగా ఈ పవిత్ర క్షేత్రమునందు ఎన్నెన్నో అద్భుతమైన మహిమలు జరిగినవి — ఎన్నెన్నో చిత్ర విచిత్రమైన సంఘటనలు శ్రీమాత యొక్క మహిమతో జరిగినవి — జరుగుచున్నవి — ఇది అక్షర సత్యం — శ్రీమదఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి యైన శ్రీ పరాశక్తి పరమేశ్వరి శ్రీ జ్ఞాన సరస్వతీదేవి యొక్క దివ్య సన్నిధి చేరుకున్న కళాకారులందరూ ఇలా శ్రీ అమ్మవారితో తమ యొక్క (భక్తి భావాల) నివేదనను తెలియజేస్తూ కన్నీరు కారుస్తున్నారు/

అమ్మా! సరస్వతీమాతా! ఎందుకమ్మా మాకీ మానవ జన్మనిచ్చావు — ఎంత పొరపాటు జరిగి పోయిందో చూశావా అమ్మా — అమ్మా మేము ఈ మానవ జన్మనెత్తకుండా ఉంటే బాగుండును కదమ్మా — అమ్మా నీ మెడలో యున్న పూల మాలలో మేము మల్లెపువ్వులుగా పుట్టినా బాగుండును — పోనీ చేతిలో తిరుగాడుచున్న రుద్రాక్ష (స్ఫటిక) మాలలో మేము రుద్రాక్షలుగా (స్ఫటికలుగా) యున్నా బాగుండును — (ఎప్పుడూ) నిరంతరము నీ దివ్యమైన చేతిలో యుండుటం కన్నా మా జన్మకు ఇంకేం కావాలమ్మా — పోనీ! అలా జన్మించక పోయినా — ఈ బాసర పుణ్య క్షేత్రమునందు తిరుగాడుచున్న నీ భక్తుల పాదాల క్రింద ~~నలిగిపోతున్న~~ యిసుక రేణువులుగా పుట్టిన బాగుండును ఎందుకంటావా? నీ తెలిసి యున్న ఈ ప్రాంతమంతయు అత్యంత పవిత్రమైనది — అందువలన నీ భక్తుల యొక్క పాదాల క్రింద ~~యిసు~~ నలుగుచున్న యిసుక రేణువులలో మేము యిసుక రేణువులుగా పుట్టిన బాగుండును — మా జన్మ ధన్యమయ్యేనది — అమ్మా! అందుకే అశాశ్వతమైనది ఈ మానవ జీవితము — శాశ్వతమైనది నీ దివ్యమైన పవిత్ర పాద సన్నిధి!

అమ్మా! నీ కరుణా కటాక్షాల ప్రసారం మా మీద ప్రసరింప
చేయమన్నా మా జీవితాలు తరించి పోతాయి నీదివ్య
నామ గానము తో మేము మధుర మైన ఆనందము
ను పొందుతాము మధురాతి మధుర మైన నీ గాన
మే మాకు ముక్తిని ప్రసాదించును — మా తాపాల
చరితా — మహా శక్తి స్వరూపిణి యమ్మని ఎల్లవేళల
చల్లగా కాపాడుచుంటు అందరూ ఆనంద డోలికల్లో
బలలాడుచు ఆ తల్లిని వారిని అమిత భక్తి తో ప్రార్థి
స్తున్నారు — ఇట్టి పవిత్ర మైన ~~శ్రీ~~ బాసర జ్ఞాన
సరస్వతీ దేవి యొక్క పవిత్ర మైన చరిత్ర
హరికథా గానము ను ~~[illegible]~~
~~[illegible]~~ రచించిన మా గురు దేవులు
శ్రీదేవీ ఉపాసకులు — బాసర జ్ఞాన సరస్వతీ
దేవి యొక్క ఉపాసకులు (బ్రహ్మశ్రీ మాధవపెద్ది
చిన వేంకటన్న శాస్త్రి) గారి పాద పద్మములకు
నా హృదయ పూర్వక కృతాభివందనములను
సమర్పించుకుంటున్నాను — ఈ కథా గానమునకు
తగు వాద్య సహకారమునందించిన విద్వాంసులు
వయోలిన్:- శ్రీమాన్ పాలపర్తి ఆంజనేయ శర్మ గారికి
మృదంగం:- శ్రీ ఎన్. వరదాచార్యుల వారికి నా హృదయ
పూర్వక కృతాభివందనములు నాకు అన్ని విధాల
గాను యొక్క సహకారము అందిస్తున్నారు (ప్రోత్స
హిస్తు — శ్రీమద్ రామాయణము — మరియు దేవీ
భాగవతమును నా చే గానము చేయించుచు
అందరిని తరింప చేస్తున్న మహనీయులు
ఆంధ్ర ప్రదేశ్ కల్చర్ డిపార్ట్ మెంట్ అధికారి యైన
శ్రీ అరజ్జుశ్రీకాంత్ గారికి నా ప్రత్యేక మైన హృదయ
పూర్వక కృతాభివందనములు తెలియజేస్తున్నాను
అశేష భక్త మహాశయులందరిని, ఆ తల్లి జ్ఞాన
సరస్వతీ దేవి — ఆయురారోగ్య — ఐశ్వర్యాదుల
నిచ్చి ఎల్లవేళల చల్లగా కాపాడుగాక యని ఆ
జగన్మాతను హృదయ పూర్వకంగా ప్రార్థిస్తూ
ఆ శారదాంబకు మంగళహారతులను సమ
ర్పిస్తున్నాను

Scanned by CamScanner

శ్రీ జ్ఞాన సరస్వతీ క్షేత్ర మహిమ

హరికథాగానము

1 K. కానడ రాగం —
2 P. భీంపలాస్
3 K. హిందోళ
4 K. హిందుస్థానీ తోడి
5. P. హిందుస్థానీ తోడి
6 M. సారంగ

సప్త స్వరములు - 3 కాలాల్లో

1 కాలం:- సరిగమ పదనిస
సనిదప మగరిస

2 కాలం:- సరి- గమ - పద- నిస-
సని - దప - మగ - రిస -

3 కాలం:- సరిగమ, పదనిస
సనిదప- మగరిస- సరిగమ పదనిస-
సనిదప - మగరిస

7. దండకం:- శ్యామ
8. K. కళ్యాణి
9 P. ~~కళ్యాణి~~ → సారంగ
10 P. హిందుస్థానీ తోడి రాగం
11. M. సారంగ
12 P. భాగేశ్వరి
13 K. హిందోళ రాగం
14. P. భూపాల రాగం
15 P. భీంపలాస్
16 K. కళావతి
17 S. శ్రీ రాగం
18 K. కానడ రాగం

—: చివరి ఘట్టంలో శివరంజని రాగం:—
అమ్మా! సరస్వతీ లాగా ఎందుకున్నావ్ మాతో
మానవ జన్మనిచ్చావు - (దుఃఖ రసముల తో కూడుకున్న ఘట్టం)

19. ~~మం~~ మంగళం - మధ్యమావతి



మన్మాతా పితృదేవులు

కీ.శే. బ్రహ్మశ్రీ మాధవపెద్ది కనకరత్నం గారు

కీ.శే. శ్రీమతి సత్యవతమ్మ గారు

విశ్రాంత ప్రధానోపాధ్యాయులు

ప్రసిద్ధ పౌరాణికులు



కవిదంపతీ పరిచయము

"శ్రీదాస, గీరసజ్ఞ, కవిశేఖర, సాహిత్య విశారద,
జ్యోతిష విశారద, వాస్తు ప్రభాకర, ప్రవచన సుధాకర"

మాధవపెద్ది చిన వేంకన్నశాస్త్రి, ఎం.ఏ, బి.ఓ.ఎల్

శ్రీమతి గిరిజ

రచనలు:

1. శ్రీ నీడిగొండ నృహరి సుప్రభాతమ్
2. శ్రీవాసర సరస్వతీ సుప్రభాతమ్
3. వెనకయ్య మేలుకొలుపు
4. రామరసం
5. గుండెలోతు
6. క్వ్యణత్కాంచి
7. వియద్వాణి (అముద్రితం)
8. శ్రీసరస్వతీ వైభవం - హరికథ (అముద్రితం)
9. కళ్యాణ కనకదుర్గ - హరికథ (అముద్రితం)
10. శ్రీగణపతి సచ్చిదానంద జీవితచరిత్ర-హరికథ (అముద్రితం)